క్లుప్తంగా

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



పూజ చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

పీలేరు : స్థానిక బండ్లవంకలో నూతనంగా నిర్మించిన శ్రీ మాతమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 9.45 గంటలకు యంత్ర ప్రతిష్ట, 10.45 గంటలకు విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ రకాల హోమాలు, కలశోద్వాసన, ప్రాణప్రతిష్ట, కన్యగోవత్స, దర్పణ దర్శనం, మహాబలి, ఆలయ శిఖర కుంభాభిషేకం, మహానైవేద్యం, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటయ్య, నాగభూషణం, పి. ద్వారకనాథరెడ్డి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దమండ్యం: ప్రజా సమస్యల పరిష్కారానికి సిబ్బందితో కలసి కృషి చేస్తామని డీఎల్‌పీవో నాగరాజు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య, పారిశుధ్యం, సమస్యలపై పంచాయతీల వారీగా సమీక్షించారు. తాగునీటి సమస్య ఎక్కడైనా ఉంటే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చెత్త సేకరణ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలన్నారు. పక్కాగృహాల నిర్మాణంపై ఆరా తీశారు. గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అశోక్‌కుమార్, హౌసింగ్ ఏఈ అక్రమ్ లు పాల్గొన్నారు.

మురాఖా అందరికీ ఆదర్శం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

పెద్దతిప్పసముద్రం: రచయిత రషీద్ అహ్మద్ సిద్దీఖీకి మురాఖా సాహిత్య కృషి మరువలేమని, ఆయన అందరికీ ఆదర్శమని ఎంఈఓలు నారాయణ, గౌస్‌పీర్ కొనియాడారు. రషీద్ అహమద్ సిద్దీఖీకి మురాఖా జీవిత చరిత్రను స్కూల్ అసిస్టెంట్‌గా డాక్టర్ కే.రహ్మత్‌బీ రచించారు. బుధవారం ఈ పుస్తకాన్ని ఎంఈఓలు ఆవిష్కరించారు. స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్‌లో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్‌గా డాక్టర్ కే.రహ్మత్‌బీ పని చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం కాట్నగల్లు గ్రామానికి చెందిన ఈమె హైదరాబాద్‌లో ఎంఏ, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఉర్దూ లాంగ్వేజ్ ఎంఫిల్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అంతేగాక ఈమె గుర్రంకొండ మండలం తరిగొండలో ఉర్దూ లాంగ్వేజ్ పండిట్‌గా పని చేసిన సమయంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన చెన్నై స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ సీ.రంగరాజన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందారు. రహ్మత్‌బీ పుస్తకాన్ని రచించడం ఎంతో గర్వకారణమని ప్రధానోపాధ్యాయురాలు అపర్ణదేవి ప్రశంసించారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



వెన్నెల స్నేహిత 598



కీర్తన 590



భవ్యశ్రీ 582



పి. ప్రజ్ఞ 582



జీవన్ చందు 580



రోషిత 577



క్యాత్యశ్రీ - 577



ఎం.స్నేహ 573

మదనపల్లె సిటీ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మదనపల్లె పట్టణం సొసైటీకాలనీలోని విజయభారతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎ.మనోజ్ఞ ,పి.రెడ్డి సందీప్‌లకు 596 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారు. షణ్ముకప్రియ 595, పి.భార్గవ్‌రామ్ 592, బి.గగన్‌సాయి నరసింహ 591 మార్కులు సాధించారు. 580 నుంచి 589 వరకు తొమ్మిది మంది, 580 నుంచి 589 వరకు తొమ్మిది మందికి మార్కులు వచ్చాయన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలలో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.సేతు, వైస్ ప్రిన్సిపాల్ నిశ్చల అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా

మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలో వివేకానంద (రాంరెడ్డి లేవుట్) మున్సిపల్ పాఠశాలకు చెందిన పి.ధనుశ్రీ 591 మార్కులు సాధించారు. మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాల (రాంరెడ్డి లేవుట్)లో 77 శాతం, జెడ్పీ ఉన్నత పాఠశాల బసినికొండ 64, సీటీఎం 72, జెడ్పీహెచ్‌ఎస్ మదనపల్లె 49, పెంచుపాడు 71, బాలాజీనగర్ (ఉర్దూ) 90, కొత్తవారిపల్లె 59, చీకలబైలు 71, బాలికల ఉన్నత పాఠశాల 72,ఉర్దూ మున్సిపల్ ఉన్నత పాఠశాల 73 హోప్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 63, వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాల (మాయబజార్) 79, నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల 70, బాపూజీ మున్సిపల్ ఉన్నత పాఠశాల 71, సీఎస్ఐ ఉన్నత పాఠశాల 78 శాతం ఉత్తీర్ణత సాధించారు.

విజయకేతనం

మదనపల్లె పట్టణం కదిరిరోడ్డులోని రాయలసీమ విద్యా సంస్థల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన ఎం.ప్రణీత్ 583, ఆర్.ధన్యశ్రీ 581, శరణ్యశ్రీ 564 మార్కులు సాధించారు. వందశాతం పరీక్ష ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ వి.దీపక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.సాబ్‌జాన్ తెలిపారు. తెలుగులో 20 మంది, హిందీలో 12, ఇంగ్లీషు 10, మ్యాథ్స్ 11, సైన్సు 14, సోషియల్ 15 మంది విద్యార్థులకు 100 మార్కులు సాధించినట్లు తెలిపారు.

షిర్డిసాయి పాఠశాలలో..

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మదనపల్లె మండలం సీటీఎంలోని శ్రీ షిర్డిసాయి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సి.మెడినిక్షేత్ర 564 మార్కులు, ఎస్.దీక్ష అగర్వాల్ 561 మార్కులు, మీనాక్షి 529 మార్కులు, వి.కిరణ్‌కుమార్‌రెడ్డి 526 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గాని లక్ష్మన్న తెలిపారు.

కేవీపల్లె : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఎంఈవో రెడ్డిబాషా తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 475 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 372 మంది ఉత్తీర్ణులై 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గ్యారంపల్లె కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సి. జీవన్‌చందు 580 మార్కులు, సొరకాయలపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. యూనస్ 579 మార్కులు గ్యారంపల్లె ఏపీఆర్‌ఎస్ విద్యార్థి బి. తులసీరామ్ 575 మార్కులు సాధించినట్లు తెలిపారు.

పీలేరు రూరల్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక వీఎస్ఎన్ సిద్దార్థ పాఠశాలకు చెందిన విద్యార్థిని పి. వెన్నెల స్నేహిత 598 మార్కులు సాధించింది. అదే విధంగా రెడ్డి తనూజ, స్నేహ సాయి, సూషన్ రాజకుమారి 594 మార్కులు, కె. వైష్ణవి, ఎం. కీర్తిరెడ్డి, కె. జశ్విత 593 మార్కులు సాధించారు.

విద్యార్థిని ప్రతిభ

స్థానిక జ్యోతిబా పూలే పాఠశాల విద్యార్థిని జి. అక్షయ 590, జి. హేమశ్రీ 572, ఇ. షాలిని 569, పి. రెడ్డిజ్యోత్స్న 564 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వి. రాధారాణి తెలిపారు.

పదిలో టాప్ లేపిన అంగళ్లు జడ్పీ హైస్కూల్

కురబలకోట: పది ఫలితాల్లో అంగళ్లు జెడ్పీ హైస్కూల్ మండలంలోనే ప్రథమ స్థానంలో నిలచింది. అంగళ్లు హైస్కూల్ విద్యార్థిని జి.భవ్యశ్రీ 600కు 582 మార్కులు సాధించి మండలంలో టాప్‌గా నిలచింది. అదే హైస్కూల్‌కు చెందిన ఆర్. మనోజ్ కుమార్ రెడ్డి 568, జి. వైష్ణవి 568, ఎస్. అసీఫా 567 మార్కులతో మండలంలోనే అత్యుత్తమ మార్కులతో నిలిచారు. ముదివేడు కేజీబీవి 85 శాతం, అంగళ్లు జెడ్పీ హైస్కూల్ 81 శాతం, మోడల్ స్కూల్ 80 శాతం, తెట్టు జడ్పీ హైస్కూల్ 74 శాతం, కురబలకోట జెడ్పీ హైస్కూల్ 72 శాతం , ముదివేడు జెడ్పీ హైస్కూల్ 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ద్వారకనాథ్ తెలిపారు.

పెద్దమండ్యం: పదో తరగతి ఫలితాల్లో 84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో మనోహర తెలిపారు. బుధవారం వెలువడిన పది ఫలితాలలో మండలంలోని ఐదు ఉన్నత, ఒక కెజిబివి, మోడల్ పాఠశాలలకు చెందిన 375 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 306 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఇందులో పెద్దమండ్యం మోడల్ పాఠశాలకు చెందిన ఎస్ ఇమ్రాన్ 571 మార్కులు సాధించాడు. అలాగే కలిచెర్ల తెలుగు ఉన్నత పాఠశాలకు చెందిన సరియా అన్జుమ్ 550, ఏ శరత్‌కుమార్ 545 మార్కులు సాధించాడు.

పెద్దతిప్పసముద్రం: పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో మండలంలోనే పీటీఎం తెలుగు హైస్కూల్ మొదటి స్థానంలో నిలవగా మోడల్ స్కూల్ విద్యార్థులు చివరి స్థానంలో నిలిచారు. పీటీఎం హైస్కూల్‌లో చదివిన మాధవి 574, చందన 572, కందుకూరు హైస్కూల్ విద్యార్థి శివప్రసాద్ 573 అత్యధికంగా మార్కులు సాధించినట్లు ఎంఈఓలు నారాయణ, గౌస్‌పీర్ తెలిపారు.

గుర్రంకొండ: పదో తరగతి పరిక్షా ఫలితాల్లో స్థానిక ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థిని టి. ఉమా 571 మార్కులు సాధించినట్లు ఎంఈవో సురేంద్రబాబు తెలిపారు. స్థానిక తెలుగు జెడ్పీహైస్కూల్‌కు చెందిన అప్సానా అనే విద్యార్థిని 571 మార్కులు సాధించిందన్నారు. మండలంలోని చెర్లోపల్లె జెడ్పీ హైస్కూల్లో 27 మందికి గానూ 16 మంది, గుర్రంకొండ ఉర్దూ జెడ్పీహైస్కూల్లో 78 మందికిగానూ 26 మంది, తెలుగు జెడ్పీహైస్కూల్లో 106 మందికి గానూ 43 మంది, మర్రిపాడు తెలుగు జెడ్పీ హైస్కూల్లో 26 మందికి గానూ 17 మంది, మర్రిపాడు ఉర్దూ జెడ్పీ హైస్కూల్లో 10 మందికి ఏడుగురు, ఎల్లుట్ల జెడ్పీహైస్కూల్లో ఎనిమిది మందికిగానూ ఆరుగురు, ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో 35 మందికిగానూ 32 మంది, తరిగొండ జెడ్పీహైస్కూల్లో 61 మందికి గానూ 29 మంది, టి.పసలవాండ్లపల్లె జెడ్పీహైస్కూల్లో 21 మందికిగానూ 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు.

కలికిరి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 69శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కరీముల్లా తెలిపారు. బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి పి. ప్రజ్ఞ 582మార్కులు రాబట్టింది. కలికిరి ఏపీఎంజేపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని ఎ.లక్ష్మీప్రియ 583 మార్కులు, బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జెన్నిఫర్ సలోని 578 మార్కులు, మేడికుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థి చైతన్యప్రసాద్ 545 మార్కులు సాధించగా, మండల పరిధిలో బాలురు 52శాతం, బాలికలు 80శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. గడి ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు.

ములకలచెరువు: పది పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం వెలుబడిన ఫలితాల్లో ములకలచెరువు ఉన్నత పాఠశాల విద్యార్థిని యం. క్యాత్యశ్రీ 577, సోంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. నౌషద్ 572, మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్. ఉస్మాన్ అంజుమ్ 561 మార్కులు సాధించారు.

రామసముద్రం : రామసముద్రం మండలంలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చెంబకూరు హై స్కూల్ కు చెందిన కీర్తన 590 సాధించింది. మోడల్ స్కూల్‌కు చెందిన భవ్యశ్రీ 573, మేఘన 573, హేమశ్రీ 566, యక్షిత 567 సాధించారు. అలాగే చెంబకూరు జెడ్పీ హైస్కూల్ లో కీర్తన 590, భువనేశ్వరి 578, అనుష్క 572 సాధించారు. కేజీబీవీ పాఠశాలలో 92శాతం ఉత్తీర్ణత సాధించారు.

తంబళ్లపల్లె: మండలంలో బుధవారం విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు 96 శాతం ఫలితాలతో హవా చాటుకున్నారు. నవీన్‌కుమార్‌రెడ్డి 589 మార్కులు, వాహిద్ 575 మార్కులు సాధించాడు. పల్లవి 573 దక్కించుకుంది. దీక్షిత 551 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో యశ్వంత్ 569, శివమణి 555 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం రామాంజులు తెలిపారు. కోసువారిపల్లె పాఠశాలలో హారతి 539, హేమంత్‌రెడ్డి 536 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం రమణారెడ్డి తెలిపారు.

ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

బి.కొత్తకోట: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపారు. సాంఘిక సంక్షేమ బి.కొత్తకోట బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కే.రోషిత 577 మార్కులు, గురుకుల విద్యాలయ విద్యార్థి బి.గోపిచంద్ 576 మార్కులు, బడికాయలపల్లె హైస్కూల్ విద్యార్థిని పల్లవి 571 మార్కులు, ఆదర్శ విద్యాలయ విద్యార్థి తేజశ్వనీ 560 మార్కులు సాధించారని ఎంఈవో రెడ్డిశేఖర్ తెలిపారు.

కలకడ : పదో తరగతి ఫలితాల్లో బాలికలగురుకుల పాఠశాల విద్యార్థి పి.ప్రజ్ఞ 582 మార్కులు, వి.నిరోష 574మార్కులు, యం.అంజన 561మార్కులు సాధించారు. ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 64 మందికి 59మంది ఉత్తీర్ణతతో 92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి మునీంద్రనాయక్ తెలిపారు.

నిమ్మనపల్లె: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులతో సత్తా చాటారు. నిమ్మనపల్లి జెడ్పీ హైస్కూల్ (తెలుగు)కు చెందిన విద్యార్థిని ఎం.స్నేహ 573 మార్కులు, వై.వాసవి 571 మార్కులు సాధించింది. రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని బి.శ్రీహాసిని 570 మార్కులు, వి.హారిక రెడ్డి 563 మార్కులతో, కనోజ్ రెడ్డి 561 మార్కులతో ప్రతిభ చాటారని పేర్కొన్నారు.



విద్యార్థులతో విజయభారతి విద్యా సంస్థల చైర్మన్ సేతు



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

కృష్ణా జలాల మళ్లింపు పనులపై నిర్లక్ష్యం

బి.కొత్తకోట: కృష్ణా జలాల మళ్లింపు పనులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన బి.కొత్తకోటలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను కలిసి పార్టీ పటిష్టతపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కోవిడ్ కష్టాల్లో ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఏ సంక్షేమ పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి 75 ఏళ్లలో జరగలేదన్నారు, హంద్రీ-నీవా ప్రాజెక్టు పుంగనూరు ఉపకాలువకు తూములు ఏర్పాటు చేసి చెరువులకు కృష్ణా జలాలను మళ్లించి రైతులకు సాగునీరు అందించాలని చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వం దీన్ని విస్మరించి రైతులకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. కాలువ వెంబడి తూములు, బ్రిడ్జిలను నిర్మించేందుకు ప్రణాళిక అమలు చేసి నిధులు మంజూరు చేసి పనులు చేయించామన్నారు. వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సాంబశివ, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచు నాగిరెడ్డి, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, అయూబ్, శశికుమార్‌రెడ్డి,రాయల్‌సలీం, సాయి, అభిలాష్‌రెడ్డి, మహేష్, సబ్జి పాల్గొన్నారు.



నాయకులతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

మత్తు పదార్థాలకు బానిసకావద్దు

మదనపల్లె సిటీ: యువత మత్తు పదార్థాలకు బానిసకావద్దని వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.క్రిష్ణకిషోర్ అన్నారు. బుధవారం స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. మత్తు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. మత్తు అనేది రకాలుగా సమాజం మీద ప్రభావం చూపుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవితను నాశనం చేసుకుంటున్నారని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ రామలింగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

కేవీపల్లె : 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుధాకర్, ఎంఈవోలు రెడ్డిబాషా, సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల వయస్సు నిండి ప్రైవేట్ పాఠశాలకు 3 కిలోమీటర్ల సమీపంలో నివాసం ఉన్నవారు అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ (అల్పాదాయ వర్గాల)వారు అర్హులని తెలిపారు. ఈ నెల 28 నుంచి మే 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రేపు విగ్రహ ప్రతిష్ట

పీలేరురూరల్ : మండలంలోని వేపులబైలు పంచాయతీ కంచంవారిపల్లెలో శ్రీ అభయ ఆంజనేయస్వామి 25 అడుగుల విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం అభిషేకం, ప్రసాన వినియోగం, మధ్యాహ్నం 12 గంటలకు మహాకుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు.

ఉగ్రవాదాన్ని అంతం చేయాలి

మదనపల్లె సిటీ: పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ ఖండించారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హహల్గాంలో అత్యంత హేయమైన, హింసాత్మకమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఉగ్రదాడి హేయమైన చర్య

కలికిరి (వాల్మీకిపురం): జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేసి 28 మందిని పొట్టన పెట్టుకోవడం దారుణమని వాల్మీకిపురం పట్టణం గాంధీ బస్టాండ్‌లో బుధవారం రాత్రి స్థానికుడు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో అసువులు బాసిన మృతుల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. కులమతాల కతీతంగా స్థానికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

పెద్దతిప్పసముద్రం: తంబళ్లపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో మండలంలోని కందుకూరులో ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన పాస్టర్ జైదీప్‌రాజా, కాకుల నజీర్, బుడ్డా నాగరాజు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం కందుకూరు, కాటన్నగల్లు, పీటీఎంలోని వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యుల ఇళ్లకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

పీలేరు : మండలంలోని యర్రగుంటపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు భక్తవత్సలరెడ్డి కుమారుడు హేమంత్‌కుమార్‌రెడ్డికి బండకిందపల్లెకు చెందిన రెడ్డెప్పరెడ్డి కుమార్తె సాత్వికతో స్థానిక ఎంఎస్ఆర్ కల్యాణమండపంలో బుధవారం వివాహం జరిగింది. ఈ వివాహానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను ప్రకాష్‌రెడ్డి, వినోద్, హబీబ్‌బాషా, ఆనంద్, షాకీర్, మునీర్, దావూద్, ఉదయ్ కుమార్, కాలనీ చిన్న పాల్గొన్నారు.



నూతన వధూవరులతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

కలకడ : ప్రభుత్వ రంగ సంస్థలు అయిన బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖల జనరల్ మేనేజర్ దేవరాజ్ ప్రభాహరన్ కోరారు. బుధవారం కలకడ సప్తగిరి గ్రామీణబ్యాంక్ శాఖను నూతన భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో వందకోట్లు వ్యాపారం చేసి కలకడ గ్రామీణ బ్యాంక్ మొదటిస్థానంలో నిలిచిందని తెలిపారు. మధ్యవర్తులు లేకుండా వచ్చి బ్యాంక్ అధికారులను సంప్రదించాలని సూచించారు. బ్యాంక్ నుంచి తీసుకున్న రుణాలు ఆదాయ కార్యక్రమాల కొరకు వాడుకొని సక్రమంగా తిరిగి చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ తేజశ్విని, మేనేజర్ శివరామిరెడ్డి, కలకడ, తరిగొండ, మహల్ బ్రాంచ్‌ల మేనేజర్‌లు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

శక్తియాప్ ద్వారా మహిళలకు భద్రత

మదనపల్లె సిటీ: మహిళలు అత్యవసర పరిస్థితుల్లో శక్తియాప్ వినియోగించి తక్షణ సహాయం పొందవచ్చునని డీఎస్పీ మహేంద్ర అన్నారు. బుధవారం చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మహిళలకు భద్రతపై విశ్వాసం పెరిగి సాంకేతిక సాయంతో మరింత బలంగా ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమలలో రూరల్ సీఐ కళా వెంకటరమణ, శక్తి టీమ్ ఇన్‌చార్జి గాయిత్రి, కాలేజీ డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అరుణ్‌కుమార్‌రెడ్డి, ఉమెన్ ఎంపర్‌మెంట్ సెల్ ఇన్‌చార్జి నీలిమ, కెరియర్ గైడెన్స్ సెల్ ఇన్‌చార్జి ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

పీలేరురూరల్ : పీలేరు గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని కోరారు. వీధి దీపాలు లేని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో గురుమోహన్, శానిటరీ నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.